కాటేసిన పెంపుడు తండ్రి

బావమరిదితో కలిసి బాలికపై అత్యాచారం ధర్మవరంలో అమానుష ఘటన

ప్రజాశక్తి - ధర్మవరం రూరల్

కూతురిలా చూసుకుంటున్న బాలికపై పెంపు తండ్రి అఘాయిత్యానికి పాల్పడ్డాడు. తన బామ్మర్దితో కలిసి చిన్నారిపై అత్యాచారానికి ఒడిగట్టాడు. బాలిక గర్భం దాల్చడంతో ఈ అమానుష ఘటన బహిర్గతం అయ్యింది. శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం పట్టణంలో చోటు చేసుకున్న ఈ ఘటన వివరాలు ఇలా ఉన్నాయి... ధర్మవరం పట్టణంలోని లక్ష్మీచెన్నకేశవపురంలో నివసిస్తున్న దంపతులకు పిల్లలు లేరు. వారు గత 14 సంవత్సరాల క్రితం చిత్తూరు జిల్లా బోయకొండ గంగమ్మ ఆలయానికి వెళ్లిన సమయంలో అక్కడ అనాథగా ఉన్న ఒక బాలికను దత్తత తీసుకున్నారు. అప్పటి నుంచి ఆ బాలిక ఈ దంపతుల వద్దనే ఉంటోంది. కూతురిలా చూసుకోవాల్సిన ఆ బాలికపై పెంపుడు తండ్రి కన్నేశాడు. పలుమార్లు బాలికపై అత్యాచారానికి ఒడిగట్టాడు. అంతటితో ఆగకుండా వరుసకు బావమర్ది అయ్యే వ్యక్తితోనూ బాలికను బయపెట్టి అత్యాచారం చేయించాడు. ఇలా వీరిద్దరూ పలుమార్లు దారుణానికి పాల్పడ్డారు. రెండు రోజులుగా బాలిక నీరసంగా ఉండడంతో పెంపుడు తల్లి ఏమని అడిగింది. దీంతో బాలిక తనపై జరుగుతున్న అఘాయిత్యాన్ని తెలిజేసింది. వెంటనే తల్లి బాలికను తీసుకుని ధర్మవరం డీఎస్పీ హేమంత్‌కుమార్‌ను కలిసి జరిగిన విషయాన్ని తెలియజేసింది. ఈ ఘటనపై డీఎస్పీ మాట్లాడుతూ బాలిక గర్భం దాల్చడానికి కారణమైన పెంపుడు తండ్రి అతని బామ్మర్దిపై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేశామన్నారు. ప్రస్తుతం నిందితులు పరారీలో ఉన్నారని, త్వరలో వారిని అరెస్టు చేస్తామని తెలియజేశారు.



బ'డుల్'..!

రాష్ట్రంలో కూటమి సర్కార్ అధికారంల్లోకి వచ్చినప్పటి నుంచి ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తామంటూ పదేపదే చెబుతోంది. దీనిపై పెద్ద ఎత్తున ప్రచారమూ చేస్తోంది. (పేరెంట్స్, టీచర్స్ మీటింగ్(పిటిఎం) పేరుతో పెద్ద ఎత్తున హడావుడి చేస్తోంది. పాఠశాల తల్లిదండ్రుల కమిటీ ఎంపికలో ఎప్పుడూ లేని విధంగా అధికార పార్టీ వారే ఉండాలంటూ బడులను సైతం రాజకీయాలకు నిలయంగా మార్చారనే విమర్శలున్నాయి. ఇది చాలదన్నట్లు పేరెంట్స్, టీచర్స్ మీటింగ్ పేరుతో విద్యాలయాలను ప్రచారాలకు నిలయంగా మార్చుకోవడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ప్రచార ఆర్భాటం ఇలా బడుల్లో మాత్రం సమస్యలు రాజ్యమేలుతున్నాయి. చాలా పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. ఉపాధ్యాయులు తగినంత మంది లేని పరిస్థితి ఉంది.

హిందూపురంలో నిధులు మంజూరు చేయకపోవడంతో ఆగి పోయిన నాడు-నేడు పనులు

◆ పిటిఎం పేరుతో ప్రభుత్వం హడావుడి
◆ పాఠశాలల్లో కనిపించని కనీస సౌకర్యాలు
◆ వేధిస్తున్న ఉపాధ్యాయుల కొరత
◆ ప్రచార ఆర్భాటం కోసమే పిటిఎం

జూలైలో కొత్తచెరువులో జరిగిన మెగా పిటిఎంలో పాల్గొన్న చంద్రబాబు, మంత్రి లోకేష్

ప్రజాశక్తి-హిందూపురం

కూటమి ప్రభుత్వం ఆర్భాటంగా తీసుకొచ్చిన కార్యక్రమాల్లో పేరెంట్ టీచర్స్ మీటింగ్(పిటిఎం) ఒకటి. గత నెలలో శ్రీసత్యసాయి జిల్లా కొత్తచెరువులో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారాలోకేష్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. పాఠశాలల రూపురేఖలు మార్చేస్తున్నామంటూ ఈ సమావేశంలో బీరాలు పలికారు. ప్రభుత్వ పాఠశాలల విషయంలో మాటలు కోటలు దాటినా ఆచరణ గడపదాటలేదన్న విషయం పలు ప్రభుత్వ పాఠశాలలను చూస్తే తెలుస్తుందంటూ తల్లిదండ్రులు వాపోతున్నారు.

సత్యసాయి జిల్లాలో 2062 పాఠశాలలు, 22 జూనియర్ కళాశాలలు ఉన్నాయి. గత ప్రభుత్వ హయాంలో నాడు-నేడు కింద హిందూపురం పట్టణం, మండల వ్యాప్తంగా మొదటి విడతలో రూ.12.48 కోట్లతో 34 పాఠశాలలను అభివృద్ధి చేశారు. రెండవ విడతలో రూ.24.50 కోట్లతో 77 పాఠశాలలను అభివృద్ధి చేయాడానికి అవసరమైన అన్ని చర్యలూ తీసుకోన్నారు. సత్యసాయి జిల్లా వ్యాప్తంగా 623 పాఠశాలల్లో అవసరమైన మౌలిక సదుపాయాలు, అదనపు భవనాల నిర్మాణాల కోసం రూ.15.50 కోట్లు అవసరం ఉందని అధికారులు ప్రభుత్వనికి నివేదిక పంపారు. జిల్లాలో 623 పాఠశాలల్లో తొమ్మిది రకాల అంశాలతో పాఠశాలలను అభివృద్ధి చేసేందుకు నాటి ప్రభుత్వం రూ.15.50కోట్లను మంజూరు చేసింది. ఇందులో అదనపు తరగతి గదుల నిర్మాణంతో పాటు శ్లాబ్ రిపేరు పనులు, మరుగుదొడ్ల నిర్మాణం, కిటికీలు, తలుపులు ఏర్పాటు చేయడం తదితర పనులు ఉన్నాయి. వైసిపి ప్రభుత్వం అధికారం కోల్పోయే నాటికి అన్ని పాఠశాలల్లోను పనులన్నీ పెండింగ్‌లో ఉన్నాయి. టిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నాడు-నేడు పథకాన్ని మన బడి-భవిష్యత్‌గా మార్చింది. మన బడి-భవిష్యత్‌కు సంబంధించి విధాన పరమైన నిర్ణయం తీసుకోవాలని, అంతవరకూ ఎటువంటి పనులూ చేపట్టొద్దంటూ ప్రభుత్వం గతేడాది జూన్‌లో ఆదేశాలు జారీ చేసింది. దీంతో ఎక్కడి పనులు అక్కడే ఆగిపోయాయి. పనులు నిలిచిపోవడంతో పాటు నిర్మాణ పనులకు పంపిణీ చేసిన సిమెంట్ బస్తాలు వినియోగించేందుకు వీలు లేకుండా గడ్డకట్టుకుపోయాయి. వీటితో పాటు టన్నుల కొద్దీ ఇనుము తుప్పుపట్టి పనికిరాకుండా పోయింది. ఏడాది కాలంగా ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకోని ఫలితంగా కోట్ల రూపాయల ప్రజా ధనం బూడిదలో పోసిన పన్నీరుగా మారింది. నిర్మాణాలు పనులు ప్రారంభం కాక పాఠశాలలు మొండి గోడలతో దర్శనం ఇస్తున్నాయి. తలుపులు, కిటికీలు బిగించకుండా కొత్త భవనాలను అలానే ఉంచేయడంతో వెక్కిరిస్తున్నాయి. మరుగుదొడ్లు లేక కారుతున్న భవనాల్లోనే విద్యార్థులు చదువులు సాగిస్తున్న పరిస్థితి కనిపిస్తోంది. వాస్తవాలు ఇలా ఉంటే కూటమి నేతలు మాత్రం ప్రభుత్వ పాఠశాలలు కార్పొరేట్‌ను తలదన్నేవిలా ఉన్నాంటూ తరచూ ఉపాన్యాసాలు ఇస్తున్నారు.

గదులు లేక వరండాలో విద్యార్థులకు విద్యాభోదన చేస్తున్న ఉపాధ్యాయులు

విద్యార్థులు మోకాళ్లపై నిరసన తెలిపినా ఫలితం శూన్యం

హిందూపురం రూరల్ మండలం తూముకుంట ప్రభుత్వ పాఠశాలలో హిందీ ఉపాధ్యాయున్ని నియమించాలంటూ విద్యార్థులు మోకాళ్లపై నిలబడి వేడుకున్నారు. అయినా ఇప్పటి వరకు ఆ పాఠశాలకు హింది ఉపాధ్యాయున్ని ప్రభుత్వం నియమించలేదు. వంద సంవత్సరాల చరిత్ర కలిగి, దాదాపు 8 ఎకరాల విస్తీర్ణంలో మైదానం ఉండి, వేలాది మంది క్రీడా కారులను అందించిన జాతిపితా మహాత్మ గాంధీ మున్సిపల్ ఉన్నత పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయుడు లేడు. దీంతో పాటు సబ్జెక్టు ఉపాధ్యాయులూ లేరు. కనీస సౌకర్యాలు లేక, పూర్తి స్థాయిలో ఉపాధ్యాయులు లేకున్నప్పటికీ దీనిపై ప్రభుత్వం ఇప్పటి వరకు దృష్టి సారించలేదు.

హిందీ ఉపాధ్యాయులను నియమించాలని మోకాళ్లపై నిలబడి వేడుకుంటున్న విద్యార్థులు

సమస్యలను గాలికొదిలేసి పిటిఎం పేరుతో ప్రభుత్వం చేస్తున్న హడావుడిపై తల్లిదండ్రులు తీవ్ర స్థాయిలో విమర్శలు చేస్తున్నారు. ప్రచారాలు మాని పాఠశాలల అభివృద్ధిపై దృష్టి సారించాలని కోరుతున్నారు.



విలేకరులతో మాట్లాడుతున్న బొజ్జా దశరథరామిరెడ్డి, సభ్యులు

హంద్రీనీవా జలాలతో చెరువులన్నీ నింపాలి

రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథరామిరెడ్డి

ప్రజాశక్తి-సోమందేపల్లి

హంద్రీనీవా కాలువ ద్వారా జిల్లాలోని అన్ని చెరువులను నీటితో నింపాలని రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జ దశరథరామిరెడ్డి డిమాండ్ చేశారు. ఆయన సోమవారం సాధన సమితి సభ్యులతో కలిసి సోమందేపల్లి సమీపంలోని ఎత్తిపోతల పథకాన్ని సందర్శించారు. ఆయన మాట్లాడుతూ పెనుకొండ, హిందూపురం, మడకశిర నియోజక వర్గాల్లో ప్రతి చెరువు నింపి ప్రతి ఎకరాకు నీరిస్తామని నాయకులు చేసిన వాగ్దానాలు నీటి మూటలే అనానరు. 265 చెరువులు నింపాల్సి ఉండగా కేవలం 3 చెరువులు మాత్రమే నింపారని మండిపడ్డారు. కాలువలో 1000 క్యూ సెక్కుల ప్రవాహం ఉండాలని అయితే 2 పంపులతో కేవలం 214 క్యూసెక్కులు మాత్రమే పంపు చేస్తున్నారన్నారు. 6 పంపులు పని చేయాల్సి ఉండగా 2 పంపులే పని చేస్తున్నాయన్నారు. ఏటా మడకశిర బ్రాంచ్ కెనాల్‌కు 5 టిఎంసిల నీరు ఇవ్వాల్సి ఉండగా ఇంతవరకు కేవలం 0.85 టిఎంసిల నీరు మాత్రమే ఇచ్చారన్నారు. 173 కిలోమీటర్ల పొడవు గల కాలువ కింద 265 చెరువులు నింపడానికి కనీసం 3 రిజర్వాయర్లు అవసరమన్నారు. రైతులకు నీటి భరోసా లేక రైతులు చెరువుల కింద పంటలు సాగు చేయడం లేదని, దీంతో భూములు కంప చెట్లతో నిండిపోయాయన్నారు. రైతులకు నీళ్ల ఇవ్వకుండా పంట పొలాలను బీడులుగా ఉంచి, పరిశ్రమల కోసం భూమిని చౌకగా తీసుకోవాలనే ఇదంతా చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఇకనైనా ప్రజాప్రతినిధులు, నాయకులు కాలువలు, చెరువుల వెంట తిరిగి పరిస్థితిని అర్థం చేసుకొని స్పష్టమైన ప్రణాళిక ప్రకటించాలన్నారు. వారి వెంట పట్టు రైతు సంఘం నాయకులు హనుమంతరెడ్డి, జిల్లా రైతు కూలీ సంఘం నాయకులు కాశీం, చైతన్య, గంగిరెడ్డి, ఉన్నారు.

ఎరువుల దుకాణాలు తనిఖీ

ప్రజాశక్తి-చెన్నేకొత్తపల్లి

మండలంలోని పలు ఎరువుల దుకాణాలను సోమవారం ఇంటర్నల్ స్క్వాడ్ టీం తనిఖీ చేశారు. హిందూపురం అగ్రికల్చర్ ఎడి కృష్ణయ్య మాట్లాడుతూ డీలర్లు కచ్చితంగా రైతులకు రశీదు ఇవ్వాలన్నారు. ఎరువుల ధరల పట్టికను ప్రదర్శించాలన్నారు. నాణ్యమైన ఎరువులు, పురుగుమందులనే విక్రయించాలన్నారు. లేనిచో కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. వారి వెంట ఏవో మురళీకృష్ణ పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారమే గ్రీవెన్స్ లక్ష్యం : మంత్రి

ప్రజాశక్తి-రొద్దం

ప్రజల వద్దకే వచ్చి సమస్యలు తెలుసుకుని పరిష్కరించడమే గ్రీవెనస లక్ష్యమని మంత్రి సవిత తెలిపారు. త్వరలోనే అర్హులం దరికీ నూతన పింఛన్లు, పక్కా గృహాలు మంజూరు చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. స్థానిక స్త్రీ శక్తి భవన్‌లో సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్‌కు మంత్రి ముఖ్యఅతిథిగా హాజరై ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. వాటిని పరిశీలించి సంబంధిత అధికారులతో మాట్లాడి కొన్ని సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించారు. మరికొన్ని సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి సాధ్యమైనంత త్వరగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఎక్కువగా రెవెన్యూ, ఆస్తి వివాదాలు, పింఛన్లు, పక్కా గృహాల కోసం అర్జీలు అందాయి. మండలంలో చేపట్టిన రోడ్ల నిర్మాణంపై పంచాయతీ రాజ్ జెఈని అడిగి తెలుసుకున్నారు. రొద్దకంపల్లి గ్రామ సమీపంలో అంగజాల కుంటను ఆక్రమించి పనులు చేపడుతున్నారని గ్రామస్తులు ఫిర్యాదు చేయగా స్పందించిన మంత్రి వెంటనే పనులు ఆపే యాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఆర్డీవో ఆనందరావు, డిఆర్‌డిఎ పిడి నరసయ్య, తహశీ ల్దార్ ఉదయశంకర్‌రాజ్, ఎంపిడిఒ, నాయకులు మాధవనాయుడు, మండల కన్వీనర్ నరహరి, వెంకట్రామిరెడ్డి, చంద్రమౌళి, రెడ్డివారి మంజునాథ్, వీరాంజనే యులు, రామ చంద్ర, పవన్ కుమార్, శ్రీనాథ్‌చౌదరి, కంబాలపల్లి సర్పంచి మంజు, బాషా, సిద్ధన్న పాల్గొన్నారు.

ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తున్న మంత్రి సవిత

సాగుదారులకు పట్టాలు ఇవ్వాలి

కోగిర రెవెన్యూ పొలం సర్వే నంబర్ 669లో 250 కుటుంబాలు సాగులో ఉన్నారు. అసైన్మెంట్ సాగకు అనుకూలంగా చేర్పించి సాగులో ఉన్న రైతులందరికీ పట్టాలు ఇవ్వాలని కోరుతూ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నారాయణ రైతులతో కలిసి మంత్రి సవితకు వినతి పత్రం ఇచ్చారు. స్పందించిన మంత్రి అది ప్రభుత్వ భూమి అయితే కచ్చితంగా న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. వినతి ఇచ్చిన వారిలో వ్యకాసం జిల్లా అధ్యక్షులు ఎస్.వెంకటేష్, జిల్లా కమిటీ సభ్యులు నారాయణ, రాధా, అనిత, జయమ్మ, సుబ్బలక్ష్మి, పద్మావతి, సోమశేఖర్, వెంకటేష్, నిర్మల, నవీన్‌కుమారి ఉన్నారు.

సానిపల్లి పాఠశాల తనిఖీ

మండలంలోని సానిపల్లి గ్రామ ఎంపిపి పాఠశాలను మంత్రి సవిత సందర్శించి కాసేపు విద్యార్థులతో మాట్లాడారు. అదనపు తరగతి గదుల భవనాలను పూర్తి చేయించాలని ఉపాధ్యాయులు కోరగా త్వరలోనే పూర్తి చేసి అందుబాటులోకి తెస్తామని మంత్రి హామీ ఇచ్చారు. తురకలాపట్నం గ్రామం వెళ్లి ఇటీవల మృతిచెందిన టిడిపి నాయకులు అంజనప్ప చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వారి కుమారుడు షణ్ముఖనంద, కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థికసాయం అందజేశారు. అదే గ్రామంలో టిడిపి నేత శ్రీనివాసులు కుమారుడు బాబు రెండు రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులని ఓదార్చారు. రొద్దం పంచాయతీ కన్వీనర్ చిరంజీవి తల్లి అనారోగ్యంతో మృతి చెందగా ఆమె మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి-పెనుకొండ

రాష్ట్ర ప్రభుత్వం వెంటనే మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఎపి మున్సిపల్ వర్క ర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్(సిఐటియు) నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం యూనియన్ ఆధ్వర్యంలో పట్టణంలోని ఆర్డీవో కార్యాలయం ఏఓ గిరికి వినతిపత్రం ఇచ్చారు. సిఐ టియు మండల కార్యదర్శి బాబావలి, జిల్లా నాయకులు నాగరాజు, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు హరి మాట్లాడుతూ వేతనాలు పెంచాలని, ఇంజినీరింగ్, పారిశుధ్య కార్మికులకు సమ్మె కాలపు వేతనం చెల్లిం చాలని, ఆప్కాస్ ద్వారా రిటైర్మెంట్ అవుతున్న వారికి బెనిఫిట్స్ ఇవ్వాలని, పదేళ్ల సర్వీస్ ఉంటే రూ. 75 వేలు, అంత కంటే ఎక్కువ సర్వీసు ఉంటే ఏడాదికి రూ. 2 వేలు అదనంగా చెల్లించాలని, ఎక్స్‌గ్రేషియా రూ. 5 లక్షల నుంచి రూ. 7 లక్షలకు పెంచాలని, దహన సంస్కారాలకు రూ. 15వేల నుంచి రూ. 20 వేలకు పెంచాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలన్నారు. ఎన్ఎంఆర్‌లకు వేతనాలు పెంచాలని, పిఎఫ్, ఈఎస్ఐ అమలు చేయాలన్నారు. బదిలీ, కోవిడ్ కార్మికులను ఆప్కాస్‌లో చేర్చి, నెలంతా పని కల్పించి వేతనం రూ. 21వేలు చెల్లించాలన్నారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, గ్రాట్యూటీ చెల్లింపు వయోపరిమితిని 62 ఏళ్లకు పెంచాలని, సిక్, డెత్ రిటైర్మెంట్ అయిన వారి స్థానంలో వారి కుటుంబ సభ్యులకు ఉద్యోగాలు ఇవ్వాలన్నారు. పట్టణ విస్తీర్ణం మేరకు కార్మికుల సంఖ్యను పెంచాలని, చట్టబద్ధమైన సెలవులు, రక్షణ పరికరాలు, భద్రత కల్పించాలని, అర్హులందరికీ ఇళ్ల స్థలాలు, ఇల్లు కేటాయిం చాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు మహ బూబ్‌బాషా వ్యవసాయ కార్మిక సంఘం సభ్యులు వెంకట రాముడు మున్సిపల్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి వెంకటేష్, లక్ష్మీదేవి, వెంకటేష్, చంద్ర, అశ్విని, నాగలక్ష్మి, లక్ష్మీదేవమ్మ, రామాంజమ్మ, తిప్పన్న తదితరులు పాల్గొన్నారు.

ఏవో గిరిధర్‌కు వినతిపత్రం అందిస్తున్న నాయకులు

రేపు ఎక్సైజ్ వాహనాల వేలం

పెనుకొండ : ఎక్సైజ్ కేసుల్లో పట్టుబడిన పలు వాహనాలను ఈ నెల 3వ తేదీ ఉదయం 10 గంటలకు స్టేషన్ ఆవరణలో వేలం వేయనున్నట్లు ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ సృజన్‌బాబు సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆసక్తి ఉన్న వారు రూ. 3వేలు డిపాజిట్ చెల్లించి వేలంలో పాల్గొనాలన్నారు.

హౌసింగ్ జియో ట్యాగ్ గడువు పొడిగింపు

గుడిబండ : ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద గృహ నిర్మాణం కోసం దరఖాస్తు చేసుకోలేని వారికి జియో ట్యాగింగ్ చేయడానికి ప్రభుత్వం ఈ నెల 14వతేదీ వరకూ గడువు పొడిగించినట్లు ఎంపి డిఒ కేశవరెడ్డి, హౌసింగ్ ఏఈ త్రిసూల్ తెలిపారు. దరఖాస్తు చేసుకోని వారు సంబంధిత సచివాల యంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అలాగే సచివాలయ హౌసింగ్ ఇంజినీరింగ్ సిబ్బంది వద్ద మీ స్థలాల్లో జియో ట్యాగింగ్ చేయించుకోవాలన్నారు. ఇళ్లకు కూడా జియో ట్యాగింగ్ చేసుకోవా లన్నారు.

విపత్తులపై అవగాహన

ప్రజాశక్తి-లేపాక్షి

స్థానిక కెజిబివి, కళాశాలలో సోమవారం సహజ విపత్తులు, మానవ నిర్మిత విపత్తులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జాతీయ విపత్తుల నిర్వహణ సంస్థ బృందం ఇన్‌స్పెక్టర్ అవినాష్ రోడ్డు ప్రమాదాలు, భూకంపాలు సంభవించినప్పుడు, దట్టమైన పొగలు అల్లుకొన్నపుడు ఎలా ప్రాణాపాయ స్థితి నుంచి సురక్షితంగా తప్పించుకోవాలో విద్యార్థులకు వివరించారు. హార్ట్ అరెస్టుకు గురైనపుడు సిపిఆర్ ఎలా చేయాలో చూపించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ నీలిమ, హెడ్ కానిస్టేబుల్ పాటిల్, ఉపాధ్యాయులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

విద్యార్థులకు విపత్తులపై అవగాహన కల్పిస్తున్న బృందం

వీఆర్వో మోసం చేశాడని ఫిర్యాదు

ప్రజాశక్తి-సోమందేపల్లి

వీఆర్వో సోమునాయక్ రూ. 8 లక్షలు మోసం చేశారని బాధిత దంపతులు పి.కిష్టప్ప, వెంకటరమణమ్మ సోమవారం గ్రీవెన్స్‌లో డిప్యూటీ తహశీల్దార్ రెడ్డి శేఖర్‌కు వినతి పత్రం అందజేశారు. వారు తెలిపిన వివరాలు.. వీఆర్వో సోమునాయక్ రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నాడన్నారు. ఈ క్రమంలో గోరంట్ల మండలం వడిగేపల్లి పంచాయతీ పులగుర్లపల్లిలో ఉన్న తమకు చెందిన 2.03 ఎకరాల భూమిని ఎకరా రూ. 75 లక్షలకు అమ్మి తమకు రూ. 71 లక్షలతో డబ్బులు ఇచ్చారన్నారు. అక్టోబర్ 25వ తేదీ ఆ భూమిని కొన్న వారికి రిజిస్టర్ కూడా చేయించామన్నారు. ఎకరాకు రూ. 4 లక్షల చొప్పున రూ. 8 లక్షలు మోసం చేశాడని, నెలరోజులుగా ఫోన్ చేస్తున్నా సమాధానం ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. విచారణ చేసి న్యాయం చేయాలని వారు కోరారు.

రైతులకు యూరియా, వేపపిండి పంపిణీ

ప్రజాశక్తి-గుడిబండ

మండలంలోని అర్హులైన రైతులందరికీ యూరియా, వేపపిండి పంపిణీ చేస్తామని సింగిల్‌విండో అధ్యక్షులు మద్దనకుంటప్ప తెలిపారు. స్థానిక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం గోడౌన్‌లో సోమ వారం ఆయన టిడిపి మండల కన్వీనర్ లక్ష్మీనర్సప్పతో కలిసి రైతులకు యూరియా, వేపపిండి పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచిం చారు. కార్యక్రమంలో టిడిపి ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు మంజునాథ్, సీఈఓ రాజన్న, వీఆర్వో త్యాగరాజ స్వామి, కొంకల్లు రామాంజి, మాలేగౌడ్, రైతులు పాల్గొన్నారు.

యువత వ్యాపారవేత్తలుగా ఎదగాలి : మంత్రి

ప్రజాశక్తి-పెనుకొండ

యువత వ్యాపార వేత్తలుగా ఎదగాలని మంత్రి సవిత సూచించారు. పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్ సమీపంలో కోనాపురం గ్రామానికి చెందిన మూర్తి పర్యావరణ హితం కోరుతూ బయో డీగ్రే డబుల్ కవర్స్ తయారీ షాపును సోమవారం మంత్రి ప్రారంభించారు. మంత్రి మాట్లాడుతూ బయో డీగ్రేడబుల్ కవర్స్‌ను వాడటం వల్ల పర్యావరణానికి ఎలాంటి హాని కలగదన్నారు. ప్రతి ఒక్కరూ ఇలాంటి కవర్స్‌ను వాడి పర్యావరణ పరిరక్షణకు దోహద పడాలన్నారు. యువతలో వ్యాపార నైపుణ్యాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ప్రత్యేకంగా కృషి చేస్తుందన్నారు. సిఎం చంద్రబాబు ఆశయాల మేరకు ప్రతి ఇంటి నుంచి ఒకరు వ్యాపారవేత్తలుగా ఆకాంక్షించారు. కార్యక్రమంలో నాయకులు మాధవ నాయుడు, బాబుల్‌రెడ్డి, త్రివేంద్రనాయుడు, షౌకత్, రఘువీరాచౌదరి, కృష్ణమూర్తి, షమి, కూటమి నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

షాపును ప్రారంభిస్తున్న మంత్రి సవిత

ఆర్థిక ఇబ్బందుల్లోనూ ఆగని 'సంక్షేమం' : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-చెన్నేకొత్తపల్లి

రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బం దులు ఉన్నా సిఎం చంద్రబాబు సంక్షేమ పథకాలన్నీ అమలు చేస్తున్నారని ఎమ్మెల్యే పరిటాల సునీత తెలిపారు. మండలంలోని దామాజి పల్లిలో సోమవారం చేపట్టిన ఎన్టీఆర్ భరోసా పింఛన్ల కార్యక్ర మంలో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొని లబ్ధిదారులకు నగదు అందజేశారు. ఆమె మాట్లాడుతూ ప్రతి నెలా 1వ తేదీనే పింఛన్లు ఇస్తున్న ప్రభుత్వం ఎపిలో తప్ప దేశంలో ఎక్కడా లేదన్నారు. ఉచిత బస్సు మహిళలకు ఎంతో ప్రయోజనకరంగా ఉందన్నారు. గ్రామస్తులు కొన్ని సమ స్యలను ఆమె దృష్టికి తేగా వాటిని త్వరలోనే పరిష్కరిస్తామన్నారు. ఇళ్ల పట్టాలు, ఇళ్ల నిర్మాణం త్వరలోనే జరుగుతుందని, ఇందుకోసం స్థల సేకరణ చేయాలని రెవెన్యూ అధికారులను ఆదేశించినట్లు ఎమ్మెల్యే తెలిపారు.

పింఛను నగదు అందజేస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

కర్నాటకలో రోడ్డు ప్రమాదం..

దంపతులు దుర్మరణం

ప్రజాశక్తి-మడకశిర టౌన్

రోడ్డు ప్రమాదరంలో దంపతులు దుర్మరణం చెందిన సంఘటన సోమవారం తెల్లవారుజామున కర్నాటకలోని వసికేర జడగుండెనహళ్లి వద్ద చోటుచేసుకుంది. వివరాలు.. మండలంలోని గుడ్డంపల్లి గ్రామానికి చెందిన కృష్ణారెడ్డి, జ్యోతి దంపతుల కుమారుడు కర్నాటకలోని హాసన్ జిల్లా డాన్‌బాస్కో కళాశాలలో చదువుతున్నాడు. ఇతడు కళాశాలకు వెళ్లేందుకు బెంగళూరు నుంచి బస్సు టికెట్ రిజర్వేషన్ చేయించుకున్నాడు. ఆ బస్సు తెల్లవారుజామున 4 గంటలకు బెంగళూరులో హాసన్ బయల్దేరుతుంది. దీంతో వారు కుమారుడితో కలిసి తెల్లవారుజామున కారులో బయల్దేరారు. వారు 20 కిలోమీటర్లు ప్రయాణించిన తర్వాత కర్ణాటకలోని వసికేరజడగుండెన హళ్లి వద్ద కారు డివైడర్‌ను ఢీకొట్టి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో భార్యాభర్తలు అక్కడికక్కడే మృతి చెందారు. వారితో పాటు కారులో ఉన్న కుమారుడు మధు, చిదంబర్‌రెడ్డి స్వల్ప గాయాలతో బయటపడ్డారు. గమనించిన హైవే పెట్రోలింగ్ సిబ్బంది గాయపడిన వారిని సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆ దంపతుల మృతితో గుడ్డంపల్లి గ్రామంలో విషాదం చోటుచేసుకుంది. మృతిచెందిన కృష్ణారెడ్డి వైసిపి తరపున గ్రామ పంచాయతీ వార్డు మెంబర్. వారు మృతి చెందిన వార్త తెలియడంతో వైసిపి రాష్ట్ర కార్యదర్శి రవిశేఖర్‌రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి ఆనంద రంగారెడ్డి, తదితరులు గుడ్డంపల్లి గ్రామం వెళ్లి మృతులకు నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు.

ప్రమాదానికి గురైన వాహనం, మృతి చెందిన దంపతులు (ఫైల్‌ఫొటో)

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

ప్రజాశక్తి - నల్లచెరువు

మండలంలోని నల్లచెరువు, ఊబిచర్ల, తవలంమర్రి, కెజిబివి పాఠశాలల్లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు యుటిఎఫ్ తయారు చేసిన మాదిరి ప్రశ్న పత్రాల పుస్తకాలను సిమ్స్ హాస్పిటల్ ఎండి బి నిసార్ యాసిన్ ఖాన్ ఆధ్వర్యంలో సోమవారం పంపిణీ చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు తిరుపాల్ నాయక్ చెన్నకేశవ కుమార్ మాట్లాడుతూ మాదిరి ప్రశ్నపత్రాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కోశాధికారి శ్రీనివాసులు, కార్యదర్శి చెన్నూర్ తాహెర్ వలీ, నాయకులు గౌస్ ఖాన్, ఆజమ్ బాషా, రవివర్ధన్ రెడ్డి, నజీర్ , బ్రహ్మేంద్ర, టీవీఎన్ రమేష్ బాబు, ఉపాధ్యాయులు షఫీ , అశోక్ , శ్రీనివాసులు, శ్రీరాములు విద్యార్థులు పాల్గొన్నారు.

స్థలం కేటాయించాలి

ప్రజాశక్తి - ముదిగుబ్బ

సిఐటియు అనుబంధం ఏపీ ట్రాలీ యూనియన్‌కు స్థలం కేటాయించాలని ఆ యూనియన్ నాయకులు కోరారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ 24 సంవత్సరాలుగా వాహనాల నిలుపుకొనే స్టాండ్ గా ఉన్న స్థలాన్ని కొందరు స్వార్ధపరులు కబ్జా చేశారన్నారు. అలా కాకుండా అదే స్థలంలో వాహనాలు నిలుపుకొనుటకు సహకరించాలని తహశీల్దార్‌ను కోరారు. స్పందించిన ఆయన ఆక్రమణలు తొలగించాలని పంచాయతీ సెక్రెటరీకి, పోలీసులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏపీ ట్రాలీ యూనియన్ నాయకులు శ్రీరామ్ రెడ్డి, హరి, బాబా ఫక్రుద్దీన్, మురళి, సిఐటియు నాయకులు బాబ్జాన్, నౌషాద్, పకీరప్ప, అల్లా బకాష్, చికెన్ రఫీ తదితరులు పాల్గొన్నారు.

నేడు ఉచిత వైద్యశిబిరం

ప్రజాశక్తి - ముదిగుబ్బ

మండలం కొండగట్టుపల్లిలో సంస్కృతి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో బెంగళూరు వైట్ ఫీల్డ్‌కు చెందిన వైదేహి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ సహకారంతో మంగళవారం ఉచిత వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

పార్టీ బలోపేతానికి కృషి

ప్రజాశక్తి - బత్తలపల్లి

వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల నాటికి పార్టీని బలోపేతం చేయాలని టిడిపి పరిశీలకులు, టిడిపి బీసీ సెల్ అధ్యక్షులు, రామగిరి మాజీ ఎంపీపీ కుంటిమద్ది రంగయ్య పేర్కొన్నారు. గత సార్వత్రిక ఎన్నికలలో బూత్‌ల వారిగా వచ్చిన ఓటింగ్ శాతంపై సోమవారం స్థానిక పార్టీ కార్యాలయంలో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో పార్టీ పటిష్టతపై నాయకులకు పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో క్లస్టర్ ఇన్చార్జులు కాకర్ల సురేంద్ర నాయుడు, నెట్టెం రమణ, టిడిపి మండల ప్రధాన కార్యదర్శి రవి, నలబోయినపల్లి సర్పంచి ప్రభాకర్ రెడ్డి, ఆంజనేయులు, కృష్ణారెడ్డి, నారాయణస్వామి, కమతం మోహన్, సాయి, సూరి, గడిపూటి బాబు, సదాశివ, రాయుడు, రాజు,అక్కులప్ప, శ్రీనివాసులు, కిష్టయ్య, చంద్రశేఖర్ గౌడ్, అనంత, ఓబులేసు, ఆదిలక్ష్మి, చంద్ర, శివయ్య తదితరులు పాల్గొన్నారు.

డిప్యూటీ తహశీల్దార్‌గా రవినాయక్

ప్రజాశక్తి నల్లచెరువు

రవినాయక్

నల్లచెరువు డిప్యూటీ తహశీల్దార్‌గా రవినాయక్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈసందర్భంగా రెవెన్యూ సిబ్బంది నూతన తహశీల్దార్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం తహశీల్దార్ మాట్లాడుతూ అందరి సహకారంతో ప్రజాసమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. రైతు సమస్యలపై పారదర్శకంగా వ్యవహరించి సకాలంలో పూర్తి చేసి ఎటువంటి సమస్య లేకుండా చేస్తానన్నారు.

రిటైర్డ్ టీచర్‌కు సన్మానం

ప్రజాశక్తి - పరిగి

మండలంలోని ధనాపురం జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో పనిచేస్తూ ఉద్యోగ విరమణ పొందిన ఉపాధ్యాయురాలు శాంతమ్మను సోమవారం సనాన్మించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ తన జీవితానికి ఉపాధ్యాయవృత్తి ఎంతో గౌరవాన్ని ఇచ్చిందని చెప్పారు. ప్రయివేటు ఉపాధ్యాయురాలిగా 10 సంవత్సరాలు,ప్రభుత్వ విద్యారంగంలో 32 సంవత్సరాలు పాటు పనిచేయడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందన్నారు అనంతరం పూర్వ విద్యార్థులతో పాటు పాఠశాల ఉపాధ్యాయులు ఆమెను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జ్యోతిర్మయితో పాటు శ్రీకృష్ణదేవరాయ గ్రంథమాల రచయిత కల్లూరి రాఘవేంద్ర, మాజీరచయిత విశ్రాంత ప్రధాన ఉపాధ్యాయుడు ఎంసీ గంగాధర్, విశ్రాంత ప్రధాన ఉపాధ్యాయుడు కరీముల్లా, జెడ్పిటిసి సూర్యనారాయణ మండల కన్వీనర్ గోవింద్ రెడ్డి స్కూల్ కమిటీ చైర్మన్ తదితరులు పాల్గొన్నారు.

మహారాజ శ్రీ గౌరవ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టు కదిరి.
O.S.NO: 678/2024
Between:
T.మదన్ మోహన్ S/o ఈశ్వరయ్యశెట్టి, శ్రీరామ టెక్స్‌టైల్స్, తేరు దగ్గర కదిరి, శ్రీసత్యసాయి జిల్లా ...వాది
మరియు
K.యశ్వంత్ కుమార్ S/o K.శ్రీనివాసులు, రెడ్డిపల్లి(గా), నల్లమాడ(మం), శ్రీసత్య సాయి జిల్లా ...ప్రతివాది
ప్రతివాదికి నోటీసు
పై దావాలో వాది అయిన టి.మదన్ మోహన్ అనువాదికి రావలసిన బాకీని రాబట్టుకొనుటకు పై కోర్టులో OS NO: 678/2024 గల దావాను వేసియున్నారు. పై కేసులో ప్రతివాది అయిన కె.యశ్వంత్‌కుమార్‌కు తెలియజేయడమేమనగా మీ హాజరు నిమిత్తము ఘనమైన కోర్టువారు 04/12/2025న వాయిదా వేసియున్నారు. ఆ తేదీన మీరు స్వయంగా గానీ, మీ వకీలు ద్వారా గాని హాజరై ఎటువంటి అక్షేపణలు ఉన్నా తెలియజేయగలరు. అట్లు హాజరు గాని యెడల పై కేసును ఘనమైన కోర్టు వారు మీకు పరోక్షముగా తీర్మానించెదరు అని మీకు తెలియజేయడమైనది.
(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
వాయిదా తేదీ:04/11/2025
స్థలం : కదిరి ఇట్లు
తూమకుంట బాబాజాన్, MA, LLB,
యాకాశి వీరాంజినేయులు, MSC, MA, BED, M.L
వాదితరపున అడ్వకేట్స్, కదిరి

పెంచలయ్య హత్య కేసు నిందితులను శిక్షించాలి: సిపిఎం

ధర్మవరంలో నాయకుల నిరసన

పెంచలయ్య చిత్రపటానికి పెనుకొండలో నాయకుల నివాళి

హిందూపురంలో నాయకుల నిరసన

కామ్రేడ్ పెంచలయ్య హత్యతో సంబంధం ఉన్న ప్రతి ఒక్కరినీ వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని సిపిఎం, ప్రజాసంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం పుట్టపర్తితో పాటు జిల్లా వ్యాప్తంగా మండల కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ముందుగా పెంచలయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. నిరసన ర్యాలీలు, ఆందోళన కార్యక్రమాలు చేపట్టారు.

ప్రజాశక్తి - ధర్మవరం రూరల్

నెల్లూరులో ప్రజలకు అండగా నిలిచిన కామ్రేడ్ పెంచలయ్యను హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలని సిపిఎం నాయకులు జంగాలపల్లి పెద్దన్న, ఎస్‌హెచ్ బాషా, మారుతీ, ఎస్ ఎఫ్ ఐ నాయకులు నాగార్జున డిమాండ్ చేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెంచలయ్య ని హత్య చేసిన వారిని, వారిని ప్రోత్సహించిన వారిని కఠినంగా శిక్షించాలన్నారు. పెంచలయ్య కుటుంబానికి ప్రభుత్వము యాబై లక్షల రూపాయలు చెల్లించాలని, అదేవిదంగా కుటుంబంలో ఒకరికి ఉద్యోగాన్ని కల్పించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ పట్టణ అధ్యక్షులు ఎల్ ఆదినారాయణ, చేనేత కార్యదర్శి ఖాదర్ బాషా,గుంపు హరి, జంగమన్న, లాజర్, ఎస్ఎఫ్ఐ నాయకులు శ్రీనాథ్, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

కొత్తచెరువు : నెల్లూరు రూరల్ మండలానికి చెందిన సిపిఎం నాయకులు పెంచలయ్యను హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కోశాధికారి ముత్యాలు, రైతు సంఘం నాయకులు బాల అంజి డిమాండ్ చేశారు. ఈ మేరకు వారు స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద సోమవారం ప్రజాసంఘాలతో కలిసి నిరసన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆర్ఐ కిరణ్‌కి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐద్వా నాయకురాలు షబానా, జానపద కళాకారుడు నాగరాజు, నాయకులు షేక్ అజం, నాగభూషణ, చిన్నక్క, జరీనా, వెంకటేశు, సుంకమ్మ తదితరులు పాల్గొన్నారు.

ముదిగుబ్బ : నెల్లూరులో గంజాయి ముఠా చేతిలో దారుణ హత్యకు గురైన పెంచలయ్య మరణానికి కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. ఈసందర్భంగా వారు సోమవారం మండల కేంద్రంలో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు బాబ్జాన్, సిఐటియు నాయకులు పకీరప్ప, నౌషాద్, ఆవాజ్ నాయకులు అల్లా బకాష్, రఫీ, ఏపీ ట్రాలీ యూనియన్ నాయకులు శ్రీరాములు, హరి తదితరులు పాల్గొన్నారు.

తనకల్లు : నెల్లూరు జిల్లాలో పెంచలయ్యను హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు వారు సోమవారం మండల కేంద్రంలో నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఎం శివన్న, రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు వివి రమణ, సిఐటియు మండల కన్వీనర్ వేమన్న, శ్రీనివాసులు, చిన్న వెంకటరమణ, అంజి, వెంకటేశు తదితరులు పాల్గొన్నారు.

నల్లమాడ : నెల్లూరులో పెంచలయ్యను హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు వారు సోమవారం మండలకేంద్రంలో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు గోవిందు, మల్లికార్జున, రామయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.

హిందూపురం : ప్రజానాట్యమండలి గాయకుడు పెంచలయ్యను హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని సిఐటియూ, సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. పెంచలయ్య హత్యను నిరసిస్తూ సోమవారం స్థానిక అంబేద్కర్ సర్కిల్ లో సిఐటియు, సిపిఎం ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. నిందితులను కఠినంగా శిక్షించి పెంచలయ్య కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు మురళి, నరసింహమూర్తి, శ్రీరాములు, మంజు, రామాంజినప్ప, చంద్ర, బాలాజీ, నాగేష్, రంగనాథ్, గంగ రత్నమ్మ, కవితమ్మ, సుబ్బలమ్మ, బావమ్మ తదితరులు పాల్గొన్నారు.

పెనుకొండ : పెంచలయ్యను హత్య చేసిన గంజాయి ముఠాను కఠినంగా శిక్షించాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు హరి డిమాండ్ చేశారు. పట్టణంలోని సిఐటియు కార్యాలయంలో సిపిఎం నాయకులు పెంచ లయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. హరి మాట్లాడుతూ నెల్లూరు జిల్లాలో గంజాయి వ్యాపారం విచ్చలవిడిగా సాగుతుండగా, దానికి వ్యతిరేకంగా పోలీసులు, విద్యార్థులతో కలిసి పెంచలయ్య వాడ వాడలా ప్రచారం చేశారన్నారు. ప్రజలను చైతన్య పరుస్తుండడంతో సహించలేని గంజాయి ముఠా సూత్రధారి ఆరవ కామాక్షి కుట్ర పన్ని హత్య చేయించిందని మండిపడ్డారు. గంజాయి ముఠా మరణాయుధాలతో దాడి చేసి కన్న బిడ్డల ముందే దారుణంగా హత్య చేయడం దుర్మార్గం అన్నారు. పెంచలయ్య హత్యకేసుతో సంబంధం ఉన్న ప్రతి ఒక్కరినీ అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని, బాధిత కుటుంబానికి రూ. 50 లక్షల నష్ట పరిహారం, 6 ఎకరాల భూమి, భార్యకు ప్రభుత్వ ఉద్యోగం, పిల్లల చదువు బాధ్యత ప్రభుత్వమే భరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సివిల్ సప్లై హమాలీ యూనియన్ జిల్లా కార్యదర్శి నాగరాజు, వలి, సిఐటియు మండల కార్యదర్శి బాబావలి, సిపిఎం మండల నాయకులు వెంకటరాముడు, మున్సిపాలిటీ యూనియన్ నాయకులు వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

సోమందేపల్లి : కామ్రేడ్ పెంచలయ్య హంతకులను కఠినంగా శిక్షించాలని, బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలని కోరుతూ సిపిఎం మండల కమిటీ సభ్యులు లక్ష్మీనారాయణ డిమాండ్ చేశారు. ఈ మేరకు సిపిఎం మండల కమిటీ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో డిప్యూటీ తహశీల్దార్ రెడ్డి శేఖర్‌కు వినతిపత్రం ఇచ్చారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు హనుమయ్య, బోయ వెంకటేశులు, కొండా వెంకటేశులు, మాబు, ఈడిగ రామకృష్ణ, రవి, నాగభూషణం, చేనేత కార్మిక సంఘం మండల కార్యదర్శి నేసే నాగరాజు, కమిటీ సభ్యులు సంజీవప్ప, కుమ్మర కిష్టప్ప, షబ్బీర్, గాజుల రామకృష్ణ, బాబావలి, ఐద్వా మహిళా సంఘం హనుమక్క, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు పెద్దన్న, బెస్త కిష్టప్ప, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

టెట్ నుంచి మినహాయించాలి : యుటిఎఫ్

సమావేశంలో పాల్గొన్న నాయకులు

ప్రజాశక్తి - కదిరి టౌన్

2010 కంటే ముందే నియమితులై ఇన్ సర్వీసులో ఉన్న ప్రభుత్వ ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ చూపాలని యుటిఎఫ్ జిల్లాకోశాధికారి శ్రీనివాసులు, జిల్లా కార్యదర్శులు చెన్నూరు తాహెర్ వలి, సుబ్బారెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం కదిరి పట్టణంలోని ఎన్జీవో హోం నందు ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ దేశంలో పనిచేస్తున్న ఉపాధ్యాయులందరూ రెండేళ్లలోపు టెట్ పరీక్ష ఉత్తీర్ణత కావాలని, అలా కాని పక్షంలో వారిని సర్వీసు నుండి తొలగించాలని విద్యాహక్కు చట్టంలోని క్లాజ్ 23(1) ప్రకారం సుప్రీంకోర్టు సెప్టెంబర్ 1 వ తేదీన తీర్పునివ్వడం జరిగిందని చెప్పారు. ఈ తీర్పు వల్ల దేశం మొత్తం మీద లక్షలాది మంది ఉపాధ్యాయులు (మన రాష్ట్రంలో సుమారు లక్ష మంది సీనియర్ ఉపాధ్యాయులు) ఇబ్బందులు ఎదుర్కోవాల్సి పరిస్థితి వస్తుందని చెప్పారు. టెట్ పరీక్షను విద్యాహక్కు చట్టం ప్రకారం 2011 నుండి తప్పనిసరి చేశారని, అప్పటి నుండి టీచర్ వృత్తిని పొందడానికి అభ్యర్థులు టెట్ పరీక్షల్లో క్వాలిఫై అయిన తరువాత ఉపాధ్యాయులుగా నియమితులవుతున్నారని తెలిపారు. అయితే 2011 కంటే ముందు నియమితులై 20, 30 సంవత్సరాల నుండి పనిచేస్తున్న ఉపాధ్యాయులకు కూడా వర్తింపచేసేలా తీర్పు రావడంతో వారినందరినీ మానసిక ఒత్తిళ్లకు గురిచేయడం జరుగుతుందని అన్నారు. దీనిపై ప్రభుత్వాలు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు మల్లికార్జున, ఆజం భాష, సునీల్ కుమార్, సంతోష్ కుమార్ వివిధ మండలాల నాయకులు రవివర్ధన్ రెడ్డి,రమణ నాయక్, ఖాదర్ బాషా , కనికరం ప్రసాద్ , రెడ్డి రాజేష్,భార్గవ ,ఖాజా మొహియుద్దీన్ , అయూబ్ బాషా, ఖాజాపీర్ , ఇర్ఫాన్, బాషా, బ్రహ్మేంద్ర, హనీఫ్, బాలాజీ నాయక్, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

సూగూరు చెరువును కాపాడండి : కెవిపిఎస్

ప్రజాశక్తి-హిందూపురం

వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

హిందూపురం పట్టణ పరిధిలో ఉన్న సూగూరు చెరువు రోజురోజుకు కబ్జాకు గురవుతోందని, కబ్జాదారుల నుండి చెరువును కాపాడాలని కెవిపిఎస్ నాయకులు కోరారు. ఈ మేరకు వారు సోమవారం రెవెన్యూ అధికారులకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, సూగూరు చెరువు కట్టను జెసిబి సాయంతో తవ్వేస్తూ కాలువను పూడ్చి వేస్తున్నారనిఆందోళన వ్యక్తం చేశారు. దాదాపు 20 మీటర్ల దూరం చెరువు భూమిని ఆక్రమించి ప్లాట్లు వేసుకుంటున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం సర్వే చేసి ఆ భూమిని కాపాడాలని చెరువును పరిరక్షించాలని విన్నవించారు. లేనిపక్షంలో చెరువుకు చిరునామా లేకుండా పోతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి ఎం.వి.రమణ, ఉపాధ్యక్షురాలు జ్యోతమ్మ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల అభివృద్ధికి విరాళం

ప్రజాశక్తి - గాండ్లపెంట

మండల పరిధిలోని కటార్ పల్లి లో మోడల్ ప్రైమరీ పాఠశాలకు అభివృద్ధికోసం అదే గ్రామానికి చెందిన శ్రీ యోగివేమన పూజారి తుంగ నంద వేమారెడ్డి విరాళం అందజేశారు. లక్ష రూపాయల విలువైన చెక్కును హెచ్ఎం సురేష్ బాబుకు సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా దాత తుంగ ఆనంద వేమారెడ్డి మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి తనవంతు సాయం అందజేశానని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మహిళలపై అఘాయిత్యాలను అరికట్టాలి

ప్రజాశక్తి - పుట్టపర్తి రూరల్

విలేకర్లతో మాట్లాడుతున్న ఉషశ్రీచరణ్

జిల్లాలో మహిళలపై జరిగే అఘాయిత్యాలను అరికట్టే విధంగా చర్యలు చేపట్టాలని వైయస్సార్సీపి జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీ చరణ్ అన్నారు. ఈమేరకు ఆమె ఎస్పీ సతీష్ కుమార్‌కు సోమవారం వినతి పత్రం అందచేశారు. అనంతరం ఆమె విలేకరులతో మాట్లాడుతూ జిల్లాలో మహిళలపై అఘాయిత్యాలు అధికమయ్యాయని వాటిని పోలీసులు అరికట్టాలని డిమాండ్ చేశారు. రామగిరిలో అంగన్వాడి కార్యకర్త పై దాడి చేయడం దారుణమన్నారు. హిందూపురంలో వైసీపీ కార్యాలయాన్ని ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రొద్దం మండలంలో నీలిగిరి, నీలగిరి చెట్లను నరికి డీ- ఫారెస్ట్రేషన్ చేస్తున్నారని దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేసిన వారు స్పందించలేదని విమర్శించారు. దీనిపై ఎస్పీకి ఫిర్యాదు చేశామని ఉషశ్రీ చరణ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రొద్దం, పెనుగొండ, పుట్టపర్తి వైసిపి వైసిపి నాయకులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి పోటీల్లో కదిరి విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - కదిరి టౌన్

కర్నాటక రాష్ట్రం గౌరీ బిందునూరులో ఆర్గనైజర్ చంద్రశేఖర్ ఫస్ట్ గ్రేడ్ డిగ్రీ కాలేజ్‌లో నిర్వహించిన జాతీయ స్థాయి కరాటే పోటీల్లో కదిరి విద్యార్థులు ప్రతిభ కనపర్చారు. కటాస్ విభాగంలో 11 మంది పాల్గొని విజయం సాధించారు. ఈసందర్భంగా మాస్టర్ అక్బర్ అలీ మాట్లాడుతూ నేటి సమాజంలో విద్యార్థిని విద్యార్థులు కరాటేలో నేర్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు. జాతీయస్థాయి కరాటేలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు మాస్టర్ అక్బర్ అలీని అభినందించారు ఈ కార్యక్రమంలో మహబూబ్ బాషా తదితరులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - అమడగూరు

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. సోమవారం అమడగూరు మండలంలోని చినగానిపల్లి పంచాయతీలో నిర్వహించిన రైతన్న మీకోసం కార్యక్రమంలో పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డిపాల్గొన్నారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు రైతులను అన్ని విధాలా ఆదుకుంటున్నామన్నారు. అంతకుముందు మండలంలోని మహమ్మదాబాద్ ఎస్సీ కాలనిలో, కసముద్రం, సోలుకుంట్ల బలకవారిపల్లి అమడ గూరు,చినగానిపల్లి పంచాయతీలో ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్లను ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయా గ్రామాల్లో నెలకొన్న సమస్యలను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి దృష్టికి తీసుకురావడంతో అక్కడే ఉన్న అధికారులతో ఆమె మాట్లాడి పలు సమస్యలను పరిష్కరించారు. చినగానపల్లి పంచాయతీలోని సచివాలయంలో ఆయా పంచాయతీ అధికారులు మండల అధికారులతో ఆయా గ్రామాల అభివృద్ధిపై సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు ఎంపీడీఓ మునెప్ప, ఈఓఆర్డీ రాజశేఖర్, మండల ప్రభుత్వ అధికారులు , స్థానిక ప్రజాప్రతినిధులు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కరపత్రాలను విడుదల చేస్తున్న నాయకులు

ఎల్ఆర్‌జి విద్యార్థులకు స్వర్ణ పతకాలు

ప్రజాశక్తి-హిందూపురం

విద్యార్థులను అభినందిస్తున్న హెచ్ఎం సుధ

హిందూపురం పట్టణ సమీపంలోని ఎల్ఆర్‌జి పాఠశాల విద్యార్థినులు నెల్లూరు పట్టణంలో జరిగిన అస్మిత పెంకాక్ సిలాట్ ప్రీమియర్ లీగ్ పోటీల్లో స్వర్ణ పతకాలు సాధించారు. పాఠశాల విద్యార్థులు స్వర్ణ పతకాలు సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ సోమవారం పాఠశాల ఆవరణలో అభినందన సభ ఏర్పాటు చేశారు. పాఠశాల నుండి పోటీల్లో పాల్గొన్న రుచిత టాండింగ్ విభాగంలో స్వర్ణం, రుచిత టాండింగ్ విభాగంలో బ్రాంజ్ సాధించినట్లు పాఠశాల డైరెక్టర్ ప్రసాద్, ప్రధానోపాధ్యాయురాలు సుధ తెలిపారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణిస్తూ మరిన్ని విజయాలు సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఒడి హరినాథ్, ఎన్ఐఎస్ కోచ్ ఎన్.ఆర్ ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సిఐటియు మహాసభను విజయవంతం చేయండి

ప్రజాశక్తి - పుట్టపర్తి రూరల్

పోస్టరును ఆవిష్కరిస్తున్న నాయకులు

సిఐటియు అఖిల భారత 18వ మహాసభల పోస్టరును సిఐటియు నాయకులు సోమవారం విడుదల చేశారు. స్థానిక సిఐటియు కార్యాలయంలో సోమవారం జరిగిన ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఓబులు మాట్లాడుతూ డిసెంబర్ 31నుండి జనవరి 4వ తేదీ వరకు జరుగు ఈ మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. దేశవ్యాప్తంగా గత మూడు సంవత్సరాలనుండి చేపట్టిన పోరాటాలను ఈ మహాసభలో సమీక్ష చేసుకొని భవిష్యత్తులో చేపట్టాల్సిన పోరాటాల గురించి కార్యాచరణ రూపొందిస్తామని చెప్పారు. ఈ మహాసభల ముగింపు రోజు న జరిగే భారీ ప్రదర్శనలో కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు జిల్లా అధ్యక్షులు జడ్పీ శ్రీనివాసులు, జిల్లా ప్రధాన కార్యదర్శి జి.ఎల్ నరసింహులు కోశాధికారి లక్ష్మీనారాయణ, ఆఫీస్ బేరర్స్ పైపల్లి గంగాధర్, పెడపల్లి బాబా, అంకె ముత్యాలు, సిఎస్ శ్రీదేవి, శ్రీదేవి, బాబ్జాన్, అయూబ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు వేతనాలు పెంచాలి : సిఐటియు

ప్రజాశక్తి-హిందూపురం

మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న కార్మికులు

ప్రస్తుతం పెరిగిన నిత్యావసరాలకు అనుగుణంగా మున్సిపాలిటీలో పనిచేస్తున్న అన్ని విభాగాల కార్మికులకు వేతనాలు పెంచాలని సిఐటియు నాయకులు డిమాండ్ చేశారు. ఏపీ మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు సోమవారం హిందూపురం మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్, కమిషనర్ మల్లికార్జునకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి వి. ఆర్ రాము, మున్సిపల్ యూనియన్ నాయకులు మాట్లాడుతూ, 12వ పిఆర్సీ కమిటీ నియమాకం ప్రకారం కార్మికులందరికీ వేతనాలు పెంచాలని కోరారు. గత జులైలో రాష్ట్ర వ్యాప్తంగా ఇంజనీర్ కార్మికుల 10 రోజులు, పారిశుధ్య కార్మికులు 7 రోజుల సమ్మె చేశారని, ఈ సమ్మె కాలపు వేతనం చెల్లించేందుకు ముఖ్యమంత్రి అంగీకరించారని, ఇందుకు సంబంధించి జీవో జారీ చేయాలని కోరారు. పట్టణ విస్తరణకు అనుకూలంగా కార్మికుల సంఖ్యను పెంచాలని, చట్టబద్ధమైన సెలవులు, రక్షణ పరికరాలు, భద్రత, సౌకర్యాలు సకాలంలో అందించాలని కోరారు. అర్హులైన వారందరికీ ఇంటి స్థలాలు, ఇళ్ల మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో హిందూపురం మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి మురళి, అధ్యక్షులు నరసింహమూర్తి, సహాయ కార్యదర్శి చంద్ర, బాలాజీ, మంజునాథ, శ్రీరాములు, ఉపాధ్యక్షులు రామాంజనప్ప, మూర్తి, రంగనాథ్, నాగేష్, మహిళా నాయకులు కవితమ్మ, గంగరత్న, సుబ్బలమ్మ, బావమ్మ తదితరులు పాల్గొన్నారు.

పింఛన్లను సక్రమంగా పంపిణీ చేయండి

ప్రజాశక్తి - కొత్తచెరువు



పింఛను అందజేస్తున్న కలెక్టర్

ఎన్టీఆర్ భరోసా పింఛన్లను లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పంపిణీ చేయాలని. కలెక్టర్ శ్యాం ప్రసాద్ అధికారులకు ఆదేశించారు. మండల పరిధిలోని బైరాపురం గ్రామంలో సోమవారం ఉదయం పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఎ పీడీ నరసయ్య, ఎంపీడీవో నటరాజు, తహశీల్దార్ బాలాంజనేయులు, సర్పంచి రవికుమార్, కార్యదర్శి శివారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ధర్మవరం రూరల్ : టిడిపి ధర్మవరం నియోజకవర్గ ఇన్‌ఛార్జి పరిటాల శ్రీరామ్ ధర్మవరం పట్టణం 27వ వార్డ్ వైయస్సార్ కాలనీలో సోమవారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. వార్డులో గల వృద్ధులకు, వితంతువులకు, బెడ్ పేషెంట్లకు పరిటాల శ్రీరామ్ చేతుల మీదగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సందా రాఘవ, నాగూర్ హుస్సేన్, పరిసే సుధాకర్, మహేష్ చౌదరి, రాళ్లపల్లి షరీఫ్, బాబూఖాన్, ఆనంద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల బలోపేతమే 'కూటమి' లక్ష్యం

ప్రజాశక్తి - బుక్కపట్నం

ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమనిజనసేన సమన్వయకర్త, రాష్ట్ర ఇరిగేషన్ శాఖ డైరెక్టర్ పత్తి చంద్రశేఖర్ తెలిపారు. సోమవారం మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగావంటగది, మెనూ, నాణ్యతలను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ విద్యార్థులకు రుచికరమైన, నాణ్యమైన భోజనాన్ని అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, అందుకు అనుగుణంగా ప్రభుత్వము అన్ని చర్యలు చేపడుతుందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు ప్రభుత్వ పాఠశాలలో అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులకు ప్రతిరోజు మెనూ ప్రకారం నాణ్యమైన రుచికరమైన భోజనాన్ని అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు ఓబులేసు, స్కూల్ కమిటీ చైర్మన్ పుష్పవతి రమణా రాయల్, జనసేన మండల కన్వీనర్ అల్లాడి జయరాం, టౌన్ కన్వీనర్ దాసరి శ్రీనివాసులు, జనసేన యువ నాయకుడు తోట అనిల్ కుమార్, సతీష్ రాయల్, నరేంద్ర, అంజి, భాస్కర్,బోడబాటి సాయి, సాయికుమార్, సంకు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

వికలాంగుల హక్కుల చట్టంపై అవగాహన అవసరం : కలెక్టర్

పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న కలెక్టర్, తదితరులు

ప్రజాశక్తి - పుట్టపర్తి రూరల్

వికలాంగుల హక్కుల చట్టం 2016 పై ప్రతి శాఖ అధికారి అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమంలో భాగంగా విజువల్లి ఛాలెంజ్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్,శ్రీ సత్యసాయి జిల్లా వారి ఆధ్వర్యంలో వికలాంగుల హక్కుల చట్టం - 2016 తెలుగు అనువాద పుస్తకాన్ని అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వికలాంగుల హక్కులను రక్షించడం ,ప్రోత్సహించడం లక్ష్యంగా వారికి అర్థమయ్యేలా వికలాంగుల హక్కుల చట్టం - 2016 తెలుగు అనువాద పుస్తకాన్ని తయారు చేయడంతో ఇది ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. జిల్లా అధికారులు ఈ చట్టాన్ని అమలు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, జిల్లా రెవెన్యూ అధికారి సూర్యనారాయణ రెడ్డి, ఆర్డీవో సువర్ణ, వికలాంగుల సంక్షేమ శాఖ అధికారిణి జి. అర్చన, విజువల్లి ఛాలెంజ్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

లేబర్ కోడ్‌లు రద్దు చేయాలి

ప్రజాశక్తి-హిందూపురం

కార్మికులకు తీవ్ర ఇబ్బందులు కలుగచేసే నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని తూముకుంట పారిశ్రామిక కార్మిక సంఘం నాయకులు డిమాండ్ చేశారు. హిందూపురం మండలం తూముకుంట పారిశ్రామిక వాడలో కార్మిక సంఘం అధ్యక్షులు రవికుమార్ ఆధ్వర్యంలో సోమవారం ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా కార్మిక నాయకులు రవికుమార్ మాట్లాడుతూ, లేబర్ నాలుగు కోడ్‌లు అమలు చేయడం చాలా బాధాకరం. గతంలో ప్రాణాలను త్యాగం చేసి కార్మికులు సాధించుకున్న 29 చట్టాలను అమలు చేయాల్సింది పోయి ఈ ప్రభుత్వాలు వాటిని కనుమరుగు చేసి నాలుగు లేబర్ కోడ్లను నిర్ణయించి కార్మికుల జీవితాలను అంధకారంలోకి నెట్టడం అప్రజాస్వామ్యమని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కార్మిక నాయకులు సత్యనారాయణ, హరీష్ రెడ్డి, రామాంజనేయులు, రంగనాయకులు తదితరులు పాల్గొన్నారు.

శ్మశానవాటిక దారి కోసం వినతి

ప్రజాశక్తి - చిలమత్తూరు

మండలంలోని కొర్లకుంటలో శ్మశానవాటిక దారి, డ్రయినేజీ సమస్యను పరిష్కరించాలని ఎస్సీ కాలనీ వాసులు కోరారు. ఈ మేరకు వారు సోమవారం ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి వీరయ్యను కలిసి వినతి పత్రం సమర్పించారు. స్పందించిన వీరయ్య ఆర్డీవో, కలెక్టర్‌లకు ఫోన్ ద్వారా విషయాన్ని తెలియజేసి త్వరితగతిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో గోపాలకృష్ణ, నరేంద్ర, గోపాల్, రామాంజనప్ప, నరేష్, వేణు, నాగరాజు, ఎస్. నాగరాజు, ఎన్. మూర్తి, జగన్నాథ్, కాలనీవాసులు పాల్గొన్నారు.

ఫెన్సింగ్ క్రీడలో ప్రతిభ

ప్రజాశక్తి - చిలమత్తూరు

చదువుతోపాటు క్రీడల్లో కూడా విద్యార్థులు చురుకుగా పాల్గని ప్రతిభ ప్రదర్శనకు తోడ్పాటు అందిస్తున్నామని శ్రీ పొట్టి శ్రీరాములు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శశికళ తెలిపారు. ఫెన్సింగ్ క్రీడలో ప్రతిభ చాటిన విద్యార్థిని మానసకు ప్రశం సాపత్రం అంద జేసి పాఠశాల ఆవరణంలో అభి నందించారు. ఈ సంద ర్భంగా ఎచ్ఎం మాట్లా డుతూ.. రాజమండ్రిలో జరిగిన రాష్ట్ర స్థాయిలో ఫెన్సింగ్ క్రీడలలో మానస తృతీయ స్థానం సంపాదించిందన్నారు. రాష్ట్రస్థాయిలో రాణించిన మానసకు సహకరించిన ఫిజికల్ డైరెక్టర్ రామ్మూర్తి, మారుతీలను హెచ్ఎం అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సాయి శంకర్, ఉపేంద్ర, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఇసుక అక్రమంగా తరలిస్తే చర్యలు

ప్రజాశక్తి - పరిగి

మండలంలోని పెన్నా జై మంగలి నది నుండి అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తప్పవని తహశీల్దార్ హసీనా సుల్తానా డిమాండ్ చేశారు. ట్రాక్టర్ యజమానులు, జెసిబి యజమానులతో స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో సమావేశాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పనుల నిర్వహణకు అవసరాల నిమిత్తం మాత్రమే ఇసుక తరలింపు అనుమతులు ఇస్తామని ఇతర ప్రాంతాలకు అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. గ్రామపంచాయతీ అధికారుల సైతం ఈ అక్రమ తరలింపు పై అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రెడ్డప్ప, ఎస్ఐ రంగడు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా ఫిర్యాదులకు సత్వర పరిష్కారం: ఎస్పీ

ప్రజాశక్తి - పుట్టపర్తి రూరల్

ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చే సమస్యలను సత్వరమే పరిష్కారం చూపాలని సంబంధిత పోలీస్ అధికారులకు ఎస్పీ సతీష్ కుమార్ సూచించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి వచ్చిన 98 అర్జీలను స్వీకరించారు. అర్జీదారులతో ఎస్పీ ముఖాముఖి మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ తో పాటు, మహిళా డి.ఎస్.పి ఇందిర, లీగల్ అడ్వైజర్ సాయినాథ్ రెడ్డి, ఎస్‌బి సిఐ వెంకటేశ్వర్లు, డిటిఆర్‌బి సి ఐ లక్ష్మీ కాంత్ రెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.

బాల్య వివాహరహిత సమాజాన్ని నిర్మిద్దాం

ప్రజాశక్తి - ఓబుళ దేవర చెరువు

బాల్య వివాహరహిత దేశాన్ని నిర్మించడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని తహశీల్దారు శ్రీనివాసులు పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం గత సంవత్సరం నవంబర్ నెలలో బాల్యవివాహ రహిత భారతదేశం పేరుతో దేశవ్యాప్తంగా భారీ ఉద్యమాన్ని ప్రారంభించింది. 2030 నాటికి గ్రామస్థాయిలోనూ పంచాయతీ స్థాయిలోనూ మండల స్థాయిలోనూ జిల్లా స్థాయిలో ను బాల్య వివాహాలు జరగకుండా చేయాలన్నది ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ లక్ష్యాన్ని సాధించడంలో ప్రభుత్వ యంత్రాంగంతో పాటు స్వచ్ఛంద సంస్థల పాత్ర కీలకమని అధికారులు పేర్కొన్నారు. ఈ లక్ష్య సాధన కోసం సమత స్వచ్ఛంద సంస్థ గత ఏడాది నుండే గ్రామాలలో పాఠశాలలో, కళాశాలలో, మహిళ సంఘాల్లో బాల్య వివాహ లపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ మొబిలైజర్ సమత, ఎంపీడీవో శివరామకృష్ణ రెడ్డి, పిహెచ్‌సిఒ ప్రమీల, ఐసిడిఎస్ సూపర్వైజర్ విజయ కుమారి, ఎంఇఒ సురేష్, హౌసింగ్ ఏఈ, వీఆర్వో శ్రీలత పాల్గొన్నారు.

ఎయిడ్స్ రహిత సమాజ స్థాపనకు కృషి

ర్యాలీ సందర్భంగా మాట్లాడుతున్న కలెక్టర్

హిందూపురంలో మాట్లాడుతున్న సివిల్‌జడ్జి వెంకటేశ్వర్లు నాయక్

కదిరిలో ర్యాలీ ప్రారంభిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి - పుట్టపర్తి రూరల్

హెచ్ఐవి పై యువత అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్, ఎస్పీ సతీష్‌కుమార్, పుట్టపర్తి మున్సిపల్ ఛైర్మన్ ఓబుళపతి సూచించారు. ప్రపంచ ఎయిడ్స్ దినం సందర్భంగా సోమవారం భారీ అవగాహన ర్యాలీని పుట్టపర్తిలో నిర్వహించారు. ఈ ర్యాలీలో అధికారులు,అనధికారులు స్వచ్ఛంద సంస్థలు. కాలేజీ విద్యార్థులు పుర ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ శ్యాం ప్రసాద్ మాట్లాడుతూ యువత హెచ్ఐవి మీద అప్రమత్తంగా ఉండాలని, హెచ్ఐవి పై పూర్తి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ ఫైరోజా బేగం, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ అధికారిని డాక్టర్ అనుపమ జేమ్స్, ఆర్డీవో సువర్ణ, మున్సిపల్ కమిషనర్, డి సి హెచ్ ఎస్ డాక్టర్ మధుసూదన్, జిల్లా సూపర్వైజర్ జి వి రమణ, మిస్టర్ ప్రివెన్షన్ ఆఫీసర్ ఈవీ రమణ తదితరులు పాల్గొన్నారు.

కొత్తచెరువు : ఎయిడ్స్ నియంత్రణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని . జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ జ్యోతిర్లత, ఆర్డీటీ ఎటిఎల్ సంజీవరెడ్డి తెలిపారు. ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా జూనియర్ కళాశాల విద్యార్థులతో కలిసి ఉపాధ్యాయులు ర్యాలీ నిర్వహించారు కూడలిలో మానవహారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఒ మంజునాథ్, అధ్యాపకులు రవీందర్ రెడ్డిపాల్గొన్నారు.

హిందూపురం : ఎయిడ్స్ రహిత సమాజ స్థాపన కోసం అందరూ ఐక్యంగా కషి చేద్దామని స్థానిక సీనియర్ సివిల్ జడ్జి వెంకటేశ్వర్లు నాయక్, జిల్లాస్థాయి ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ అన్నపూర్ణ పేర్కొన్నారు. సోమవారం ప్రపంచ ఎయిడ్స్ నివారణ దినోత్సవం పురస్కరించుకొని స్థానిక జిల్లా స్థాయి ప్రభుత్వాసుపత్రిలో న్యాయవిజ్ఞాన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఏడాది ప్రపంచ ఆరోగ్య సంస్థ ఏదో ఒక నిదానంతో ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ముందుకెళ్లడం జరుగుతుందన్నారు. ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించకుండా వారికి ఉన్న హక్కులను కూడా వివరించాలన్నారు. అనంతరం చికిత్స పొందుతున్న బాధితులకు పండ్లు, పంచిపెట్టారు. ఇందులో భాగంగా జిల్లా స్థాయి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఎయిడ్స్ నివారణ ర్యాలీని న్యాయమూర్తితో పాటు, సూపరింటెండెంట్ అన్నపూర్ణ తదితరులు జండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు శ్రీనివాస్ రెడ్డి, రవిచంద్ర, మురళి, ఎయిడ్స్ నియంత్రణ విభాగం సిబ్బంది, వైద్యులతో పాటు ఎస్‌డిజిఎస్ కళాశాల, సప్తగిరి కళాశాల ప్రిన్సిపల్స్, ఎన్ఎస్ఎస్ విభాగం వాలంటీర్లు, ఎన్‌సిసి క్యాడెట్స్, అధ్యాపకులు విద్యార్థులు, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

న్యాయమూర్తి రక్తదానం : స్థానిక సీనియర్ సివిల్ జడ్జి డి. వెంకటేశ్వర్లు నాయక్ సోమవారం జిల్లాస్థాయి ప్రభుత్వాసుపత్రిలో రక్తదానం చేశారు. ప్రపంచ ఎయిడ్స్ నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రభుత్వాసుపత్రిలో ఏర్పాటు చేసిన కార్యక్రమాన్నిహాజరైన న్యాయమూర్తి అక్కడ ఉన్న రక్తనిధి కేంద్రాన్ని పరిశీలించి రక్తదానం చేసేందుకు ముందుకు వచ్చారు.

పుట్టపర్తి రూరల్ : హెచ్ఐవి తో బాధపడుతున్న పలు కుటుంబాలకు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో పౌష్టికాహారాన్ని సోమవారం అందజేశారు. ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా హెచ్ఐవి ఇన్ఫెక్షన్‌తో బాధపడుతున్న పది కుటుంబాలకు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఛైర్మన్ గోరంట్ల జి.ఎం. సురేష్ సహకారంతో ప్రశాంతి గ్రామ్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల వద్ద న్యూట్రిషన్ కిట్ల ను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మేనేజింగ్ కమిటీ మెంబర్ దేవాంగం జగదీష్ , రెడ్ క్రాస్ కోఆర్డినేటర్ బి. రమేష్, వాసవ్య మహిళా మండలి ప్రోగ్రాం కోఆర్డినేటర్ మంజు శ్రీ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నల్లచెరువు : ప్రపంచఎయిడ్స్ దినోత్సవంలో భాగంగా మండల ఆరోగ్య కేంద్రం నుండి బస్టాండు కూడలి వరకు మండల వైద్యాధికారిని అలేఖ్య ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది, విద్యార్థులు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో ప్రెసిడెంట్ కమ్మల వెంకటరమణ, తహశీల్దార్ రవి నాయక్, ఎంపీడీవో అశోక్ రెడ్డి, రెవిన్యూ ఇన్స్‌పెక్టర్ లక్ష్మీదేవి, ఎపిఎం రమణప్ప, అంగన్వాడి సూపర్వైజర్ జయమ్మ, సూపర్వైజర్లు సుధాకర్, రెడ్డెమ్మ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కదిరి టౌన్ : జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ వారి సహకారం తో జన జాగృతి కదిరి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో వరల్డ్ ఎయిడ్స్ డే నిర్వహించారు. ఆర్డీవో వివిఎస్ శర్మ ,కదిరి ఏరియా ఆస్పత్రి సూపరింటెండెంట్ విజయ లక్ష్మీ, డాక్టర్లు హుసేన్, నాగేంద్ర , కదిరి పట్టణ సిఐ నారాయణ రెడ్డి జన జాగృతి సిబ్బంది భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమం లో కదిరి ఐసిటిసి, ఎఆర్‌టి స్టాఫ్, జనజాగీతి సిబ్బంది. ప్రాజెక్ట్ మేనేజర్ శ్రీనివాసులు. మండల న్యాయ సేవాధికార సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.